
# నిర్ణయం



రచన: శ్రీ పేరివర్ల రామకృష్ణ

(గత సంచిక తరువాయి)

భార్యపై తొలిసారిగా రాఘవులు మెదడులో అనుమాన బీజం మొలకెత్తింది. అనుమానం పెనుభూతం లాంటిది. ఇక సహించలేక పోయాడు. విసురుగా జానకి ఉన్న గదిలోకి వెళ్ళాడు.

'నిజం చెప్పు! ఇంత రాత్రివరకూ ఎక్కడ ఉన్నావ్?' జానకి ముఖంలోకి రాక్షసంగా చూస్తూ కర్కశంగా అన్నాడు.

భర్త కోపానికి ఆమె చలించలేదు.

ఆమె ముఖం నింగిలో మెరిసే నిండు చందమామలా వుంది.

'మాట్లాడవే! ఎక్కడనుంచి వస్తున్నావ్?'

'నెలజీతానికి కుదిరానండీ! అంట్లు తోమటానికి ప్రక్క వీధి డాబా వారింట్లో - నెలకి వంద రూపాయలు. ఈ నెల అడ్వాన్సుగా పాతిక రూపాయలు ఈ రోజే యిచ్చారు - చూడండి!' ప్రశాంతంగా అంది భర్తకు రూపాయలు చూపిస్తూ.

'నాకు తెలీకుండా ఎందుకు చేశావీ పని?' కోపాన్ని తగ్గించి కాస్త నిదానంగా అన్నాడు రాఘవులు.

'మీకు తెలిస్తే - ఈ పని చేయనివ్వరని.'

'అలాగని స్వంత నిర్ణయాలు తీసుకోవటమేనా?' మళ్ళీ కోపాన్ని ప్రదర్శించాడు రాఘవులు.

'నేను చేసినదాంట్లో తప్పేముందండీ? మీరు కుటుంబ అవసరాలు ఎలానూ తీర్చలేక పోతున్నారు. చూస్తూ-చూస్తూ సంసారాన్ని సముద్రంలో ముంచేయలేము కదండీ! నేను కూడా ఎంతో కొంత సంపాదిస్తే - కాస్త అయినా గట్టెక్కగలమనీ. భారం తగ్గుతుందనీ. అందుకే పని మనిషిగా చేరాను.'

పూడుకు పోయిన గొంతుతో అంది జానకి.

రాఘవు కి విపరీతమయిన కోపం వచ్చింది.

అప్పుడు-అప్పుడు మృగంగా మారి, ఆమె చెంపమీద బలంగా కొట్టాడు. భార్యమీద చేయి చేసుకోపటం అదే మొదటిసారి!

రాఘవులు ఎంత తాగొచ్చినా, భార్యతో సహా ఎవరిమీదా ఇంతవరకూ చేయి చేసుకోలేదు. తాగొచ్చినప్పుడు నిషా దిగేవరకూ చిందులు వేస్తాడే తప్ప - మరేం చేయడు.

ఎప్పుడూ కొట్టనితండ్రి తల్లిపై చేయి చేసుకోవటంతో, పదహారేళ్ళకూతురు భయంతో ముసుగు తన్ని పడుకుంది.

ఎప్పటికో విగ్రహాన్ని పాటిస్తూ అన్నాడు. 'జానకీ! ఇకనుంచి యిల్లు కదలకు! వాళ్ళకూ, వీళ్ళకూ వెళ్ళి పని మనిషిగా కుదరక్కరలేదు.'

అప్పుడు చూసింది భర్త కళ్ళల్లోకి తీక్షణంగా.

'మీరు చెప్పినట్లుగానే నేనూ నడుస్తాను ఓ షరతు ప్రకారం!' ఉబికి వచ్చే కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది జానకి.

'ఏమిటి?'

'మీరు తాగుడు మానేయటం.'

'అది యీ జన్మలో జరగదు!'

'అయితే, నేనూ మానను. మీ నిర్ణయం మారనప్పుడు నా నిర్ణయాన్ని మాత్రం ఎందుకు మార్చుకోవాలి? పక్కింటి కామేశ్వరరావుగార్ని చూడండి. ఆయనా మీ ఫ్యాక్టరీలోనే పని చేస్తున్నారు. మీరు తీసుకునే జీతం కంటే రెండొందలు తక్కువ కూడాను. ఎంతో పొదుపుగా ఖర్చు చేసుకుంటూ కుటుంబాన్ని ఎంత అందంగా తీర్చి దిద్దుతున్నారో...

(తరువాయి 21వ పేజీలో)

వున్నాడు. వాసూ నిషాతో తానమాడుతూ-ఉషా కిరణాల రిఫ్లక్షన్‌తో మరింత ఎర్రబారిన వదనంతో వెలుగుతున్నాడు.

పశ్చిమ కనుమలలోకి సూర్యుడు జారుకుంటున్నాడు నెమ్మది-నెమ్మదిగా! సంధ్య, చీకటి చీర సింగారించుకుంటుంది. బస్ జాడ కనుచూపు మేరలో లేదు. మగువుల చిరాకు. కుర్రాళ్ళ హుషార్ అదంతా ఒక కోలాహలంగా వుంది బస్ స్టాప్! ఎవరూ, ఎవరినీ పట్టించుకోవటం లేదు. ఎవరి బాధలో వాళ్ళు వున్నారు.

రవి నిషాలో పూర్తిగా మునిగాడు, సూర్యుడు పశ్చిమాన పూర్తిగా మునిగినట్టే! తనకున్న తెలుగు పరిజ్ఞానం-బూతులతో పరిపక్వం చెందినట్లుగా. అటుగా బూతులు,

(19వ పేజి తరువాయి)

ఆయనకి తాగుడు అలవాటు వున్నా మీ అంత దారుణం కాదండీ! వేళకి యింటికి వస్తారే తప్ప. మీలా సారా దుకాణంలో కాపురం పెట్టరు. మీరూ సవ్యంగా వుంటే మన పరిస్థితి ఇంత అధ్వాన్నంగా తయారయ్యేది కాదు. భర్త సహకారం లేకపోతే, యింట్లో భార్య మాత్రం ఏం చేయగలదు చెప్పండి? మీరు ఎక్కువగా తాగటం వల్లే కదా ఫ్యాక్టరీనుండి రెండు మూడు సార్లు తీసేసారు. అయినా మీరు మారలేదు. ఇంటి పరిస్థితి చూడలేకనే నేనీ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది.' చీర కొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది.

'నువ్వు పని మానెయ్యి జానకి! నేనూ తాగుడు మానేస్తాను. నువ్వు అడ్వాన్సుగా తీసుకున్న పాతిక రూపాయలు తిరిగి ఇచ్చెయ్యి.' భార్య వంక అభిమానంతో చూస్తూ అన్నాడు రాఘవులు.

'మీరు నోటితో చెప్పటం కాదు. చేతల్లో చూపించండి. అంతవరకూ నేను పని మనిషిగానే వుంటాను.'

'నిజం...నీమీద వొట్టు! ఈరోజునుంచే తాగుడు మానేస్తాను.'

'భగవంతుడా...మా సంసారాన్ని ఇప్పటినుండైనా సరియైన మార్గంలో నడిపిస్తే అదే చాలు!' మనస్సులో అనుకుంది జానకి. *

పద్యాలలో పేలుతున్నాడు. ఈ మిత్ర త్రయం బాధపడలేక దూరంగా జరిగారు, ఆ మధ్యవయస్సు యువతుల వెనక చూడకుండానే!

రవిత్రయం వాళ్ళవైపే అడుగులేసారు.

బ్రహ్మవర్చస్సు, మొహంలో తాండవిస్తున్నా నిషా ఉషారు. దిగజారుస్తున్న ఆరవి, ఒకప్పుడు చాలా బుద్ధిమంతుడు!

... ... ...

రవి, సోమశర్మగారి ముద్దుల బిడ్డ. తొలిసూరి పంట సోమశర్మ. ఆ పల్లెకి. పౌరహిత్యం—పాండిత్యములలో మకుటంలేని మహారాజు. అతనంటే-అతని మాటంటే— ఆ పల్లెప్రజకు ఎనలేని గురి! బ్రాహ్మణులకే బ్రహ్మ!

అతను, తన కొడుకుకు యిచ్చిన శిక్షణ తెలుగు పరిజ్ఞానం ఎలాంటి వారికయినా ఆదర్శం అంటారు, ఆ జనం! అతను ముక్కోపి! కొడుకును క్రమ శిక్షణతో పెంచినందుకు తెగ మురిసి పోతారాయన! వాళ్ళ ఊరిలో ఉన్న హైస్కూల్ మొత్తానికి ప్రథముడుగా...ఆ మాటకు వస్తే—ఆ జిల్లాకు కూడా ప్రథముడుగా వచ్చిన రవి గొప్పతనానికి తనే కారణం, అని మురిసి పోతారాయన!

అలా ఎదిగిన రవి, ఒక శుభ ముహూర్తాన పట్నంలో ఉన్న కాలేజీలో అడుగిడ్డాడు. అంతవరకూ, తన పల్లె సరిహద్దులు తప్ప మరొక ఊరు కూడా తెలియని రవికి, ఆ పట్నం—పట్నం చదువు, ఎంతో ఆకర్షించింది.

తండ్రి నేర్పిన విధానాలకి-ఆ పట్నం పోకడలకి ఎంతో వ్యత్యాసం కనిపించింది. సంధ్య వార్చడం—పూజా పునస్కారాలతో – విభూది రేఖలతో వెలుగుతున్న తనని, వింతగా చూస్తూ - వెక్కిరించే వారు, చాలా మంది స్నేహితులు.

అవిగాక, రాకింగ్—హాస్టల్ వాతావరణం—అంతా అతని నడవడిని చాలా మార్చేసాయి. మొదటిలో, ఒక విధమయిన మానసిక సంఘర్షణకి గురి అయి, చాలా బాధపడేవాడు! అదిగో—సరిగ్గా ఆ సమయంలోనే, ఒకరిద్దరు మిత్రులు కలిసారు.

మెత్త—సున్నితంగా...అందంగా మాట్లాడుతూ—